@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TS-27-0016491

# మీ వార్త

తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
శుక్రవారం 11 జనవరి 2025

సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## అ నోట్లు ఎక్కడ?

- మిస్టరీగా మారిన రూ.6,700 కోట్లు..
- ఇప్పటికీ తిరిగి రాని నోట్లు..
- రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది.
- భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
- 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు

### అద్భుతాలు చేసే వారు

# మాతో రండి

- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా చేయడమే తమ లక్ష్యం
- హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచన
- హైటెక్ సిటీలో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం
- చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం
- అవుటర్ రింగ్ రోడ్డు-రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తాం



హైదరాబాద్

పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కలిసి కంపెనీలు ముందుకు వస్తే అద్భుతాలు చేయవచ్చన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా చేయడమే తమ లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెప్పుకొచ్చారు. శుక్రవారం హైటెక్ సిటీలో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఈవీ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టామన్నారు. ఆయా వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు ట్యాక్స్ తొలగించామని వివరించారు. హైదరాబాద్ సిటీని వరదలు లేని నగరంగా తీర్చి దిద్దాలన్నదే తమ ఆలోచనగా చెప్పుకొచ్చారు - మిగతా3లో



## ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

- నల్లగొండ - వరంగల్ - ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్ రెడ్డి
- కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమరయ్య
- కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ - మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజిరెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. నల్లగొండ - వరంగల్ - ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్ రెడ్డి, కరీంనగర్ - నిజామాబాద్ - మిగతా3లో

### ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై

## హైకోర్టు అసంతృప్తి




- ఆ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది..
- బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటి
- ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం
- అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలి
- హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్

గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను - మిగతా3లో



### మహారాష్ట్రలో బీజేపీ విజయానికి

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం


- గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు
- హిందుత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలు
- అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నది
- శరద్ పవార్ ప్రశంస

# టార్గెట్ కేసీఆర్...

## రేవంత్ వ్యూహం అదేనా?

హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికలు ముగిసి ఏడాది గడిచినా.. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ఆగడం లేదు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కమిషన్ వేవారు. తర్వాత విద్యుత్ కొనుగోలు ఒప్పందంపైనా విచారణ కమిషన్‌ను నియమించారు. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసింది. వీటితో రేవంత్ సర్కార్ కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావును ఇరుకున - మిగతా3లో





### ఎక్కువ రేటుకు టిక్కెట్లు అమ్మితే...

# తాట తీస్తాం

- తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఇష్టారాజ్యంగా టికెట్ రేట్లు పెంచేసి.. ప్రయాణికుల్ని గుల్ల చేస్తుంటారు.
- అధిక ధరలకు బస్సు టికెట్లు విక్రయించినట్లు తెలిస్తే.. ఆయా బస్సుల్ని సీజ్ చేస్తామంటూ హెచ్చరికలు
- తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం ఏకంగా.. 6,432 ప్రత్యేక బస్సులను టీజీఆర్టీసీ నడపేందుకు నిర్ణయం

హైదరాబాద్

సంక్రాతి వచ్చిందంటే.. బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ హడావిడి ఏ తీరుగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అవకాశం వచ్చింది కదా అని అందిన కాడికి దండుకునేందు సిద్ధమైపోతుంటారు. ఇష్టారాజ్యంగా టికెట్ రేట్లు పెంచేసి.. ప్రయాణికుల్ని గుల్ల చేస్తుంటారు. కానీ.. ఇకపై అలా వీలు కాదంటున్నారు? తెలంగాణ రవాణా, బీసీ - మిగతా3లో



## ఈ నెల 28 దాకా హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

### హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయవద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టును పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో 120(బీ), 386, 409, 506ఆర్/డబ్ల్యూ, 34ఐపీసీ, 66 ఐటీ యాక్ట్ ప్రకారం హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్‌రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టం కడదాం

– తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి పటేల్

ఆర్ సి ఇంచార్జి( మీ వార్త ) జనవరి 10

రానున్న కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి పటేల్ అన్నారు. శుక్రవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు నాగుల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడాతు.... గత 40 సంవత్సరాల నుండి విద్యాసంస్థలలో ఆంధ్ర విద్యాసంస్థలకు దీటుగా, ఉత్తర తెలంగాణలో విద్యాసంస్థలు స్థాపించి, అనేక మంది విద్యార్థులను ఉత్తేజవంతులుగా చేసిన ఘనత నరేందర్



రెడ్డిదని, కొన్ని వేల మందికి ఉపాధిని కల్పిస్తున్నారని, వివిఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేకమందికి సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తూ ఉంటారని గుర్తు చేశారు. నరేందర్ రెడ్డి 42 నియోజకవర్గాలు విస్తృతంగా తిరిగి పట్టభద్రుల సమస్యలును తెలుసుకొని, వాటిని పరిష్కరించే విధంగా చొరవ చూపుతూ దూసుకుపోతున్న నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు గ్రంథాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించిన విషయం గుర్తు చేశారు. వివిధ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఉచిత మెటీరియల్ ఇచ్చి విద్యార్థులకు అండగా నిలిచారని, పలు జిల్లాలలో గ్రంథాలయాలకు మౌలిక వసతులు కల్పించారని, ఇలాంటి నాయకుడిని పట్టభద్రులు అందరూ ఏకమై భారీ మెజార్టీతోని శాసన మండలకి పంపాలని లింగమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ చౌట సత్యం, మధుబాబు, శ్రావణ్ రెడ్డి, సంజీవ్, రమేష్, రఘు, అనూష, హేమ, సౌమ్య, నాగమణి, రజిత, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఇల్లు దగ్ధం అండగా ఉంటామన్న బి ఆర్ స్ పార్టీ

ఆర్ సి ఇంచార్జి( మీ వార్త ) జనవరి 10



మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీ పదో వార్డులో బడా హనుమాన్ దగ్గర ఈరోజు సద్దనపు శ్రీనివాస్ ఇల్లు కాలిపోవడం జరిగింది. దానికి స్పందించిన బి ఆర్ స్ పార్టీ నాయకులు రామ్ లాల్ గిల్డా బాల్క ఫౌండేషన్ ఆద్వర్యంలో 3000రూపాయలు మరియు బియ్యం 25 kg అందించడం జరిగినది. ఇంకా వారి కుటుంబానికి అండగా ఉంటానని రామ్ లాల్ గిల్డా అన్నారు. ఈ కార్య్రమంలో రెవెళ్ళి మహేష్ కౌన్సిలర్, వేముల మహేందర్, సింగర్ తగరం చిరంజీవి , చింటూ, తదితరుల పాల్గొన్నారు.

## ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి బేటీ, హర్షం వ్యక్తం చేసిన ఆత్రం సుగుణక్క సుగుణక్క

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి



హైదరాబాద్ లోని సచివాలయం వేదికగా శుక్రవారం ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క భేటి కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క,ఆదివాసీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.సమావేశం అనంతరం సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్ర పాలనకు గుండెకాయ లాంటి సచివాలయంలో ఏకంగా రెండు గంటల పాటు ఆదివాసీ నాయకులతోపాటు, పెద్దలతో చర్చించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.ఆదివాసీల ఆత్మ బంధువు,ఆదివాసీల అభివృద్ధి కాంక్షించే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం బాగా జరిగిందని,రాయి సెంటర్ పెద్దల తో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క సుదీర్ఘంగా చర్చించి పలు సమస్యలను తెలుసుకున్నారని అన్నారు.ఇప్పటి వరకు ఆదివాసి సమాజం కోసం కోసం ఇంత సమయం వెచ్చించిన సీఎం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపై, సమస్యల పరిష్కారం పై మా అభిప్రాయాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు.సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారని,అన్నారు

## బిజెపి మండల అధ్యక్షుని సన్మానించిన యువకులు గ్రామ పెద్దలు



శ్రీరంగాపూర్ మండలం మీ వార్త:

శ్రీరంగాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన నలబోతుల విష్ణువర్ధను కంబలాపూర్ గ్రామ యువకులు,పెద్దలు సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నీరడి ఆనందు, మేకల అశోక్ యాదవ్, మొగులయ్య, సాయిలు, నల్లబోతుల అశోక్, బాలు, ఎన్ రాజు, తిరుపతయ్య, నరసింహ, పర్వత్ రెడ్డి లక్ష్మీకాంత్, భీమయ్య స్నేహితులు కమలాపురం గ్రామ ప్రజలు సన్మానించడం జరిగింది. నల్లబోతుల విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వ పథకాలను అందరికీ అందే విధంగా తన వంతు కృషి చేస్తానని పేర్కొనడం జరిగింది .

## అండర్ 19 హాకీ టోర్నమెంటు కి ఎంపికైన హాకీ క్రీడాకారుడిని అభినందించిన బోలెమోని కుమార్



వనపర్తి మీ వార్త :

నేడు వనపర్తి పట్టణ స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థి జి. దినేష్ సాగర్ స్కూల్ గేమ్స్ అండర్ 19 లో జాతీయ స్థాయి లో ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బోలెమోని కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య తో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న పాఠశాల యాజమాన్యానీ అలాగే హాకీ క్రీడను రోజువారీ దినచర్య లో పాటిస్తూ హాకీ రంగంలో రాణిస్తున్న విద్యార్థి దినేష్ సాగర్ నీ వ్యాయామ ఉపాద్యాయుని అభినందించారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానుల సంబరాలు



ఆర్ సి ఇంచార్జి( మీ వార్త ) జనవరి 10

మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల సందర్బంగా చెన్నూర్ లో జనసేన రాష్ట్ర ఇన్చార్జి నాయకులు మరియు చెన్నూర్ శ్రీనివాస థియేటర్ మేనేజర్ సిద్ధూ ఆధ్వర్యంలో ఘనంగా డప్పు చప్పుళ్లతో ఊరేగింపుతో వచ్చి పట్టణం లోని శ్రీనివాస థియేటర్ లో రామ్ చరణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించడంతో పాటు బాణాసంచా పేలుస్తూ భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



బెల్లంపల్లి మీ వార్త డిసెంబర్ 10:

బెల్లంపల్లి శాంతి ఖని, మరియు శ్రావణ్ పల్లి ఓపెన్ కాస్టకు వ్యతిరేకంగా తేదీ: 12/01/2025, ఆదివారం ఉదయం: 11:00 గంటలకు ఎస్సీ కమ్యూనిటీ హాల్, కాంట చౌరస్తా (అంబేద్కర్ చౌరస్తా) నందు జరుగు రౌండ్ టేబుల్ సమావేశం నకు రావలసిందిగా, తమరి సలహాలు, సూచనలు ఇచ్చి ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ సందర్భంగాపెరకపల్లి,గుండ్లసోమరం,నర్వపెట్,మెట్పల్లి, చిత్తపూర్, జెండా వెంకటపూర్ గ్రామాలను సందర్శించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మని రామ్ సింగ్ రాష్ట్ర కార్యదర్శి M.D చాంద్ పాషా రాష్ట్ర కార్యదర్శి గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు A. మహేందర్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బట్పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ మరియు ముగ్గుల పోటీ

ఉమ్మడి ఆదిలాబాద్ మీ వార్త డిసెంబర్ 10:




కాగజ్ నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బట్టుపల్లి నందు ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల ప్రత్యేక క్యాలెండర్ 2025 ఆవిష్కరణ మరియు సంక్రాంతి పోటీలను నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనురాధ పాల్గొని గ్రామ పెద్దల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది మండల విద్యాధికారి మాట్లాడుతూ బట్టుపల్లి పాఠశాలలో పాఠశాలకు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ను ముద్రించడం జిల్లాలోని తప్రదమమని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడడం జరిగింది. పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి అభినందించారు ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అనురాధ,టి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు భక్తుల శాంతి కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు టి నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పెరుగు విలాస్, ఆర్ సత్యనారాయణ, పుష్పలత,వి రాజేష్,పాల్గొనడం జరిగింది అలాగే పాఠశాల ఏఐపిసి చైర్మన్ మల్లీశ్వరి వివో లత మరియు బట్టుపల్లి మాజీ సర్పంచ్ ఉమా, మాజీ ఎంపిటిసి పోశయ్య వార్డు మెంబర్ ఆయిల్ శంకర్, మరియు గ్రామ పెద్దలు సిరిసింగుల తిరుపతి వంగరి ప్రవీణ్ మరిశెట్టి రాజేష్ ,రామిల్ల రమేష్ పి శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## వైభవంగా శ్రీవీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం



హనుమకొండ: చారిత్రక శైవ క్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర )ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలు, మేళ తాళాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రాంతాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి సతీ సమేత శ్రీ వీరభద్ర స్వామివారి ని దర్శించుకుంటున్నారు. కాగా శ్రీ వీరభద్ర స్వామి కల్యాణోత్సవం వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. సతీ సమేత స్వామి వారి కల్యాణోత్సవంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దంపతులు, ఇతర ప్రముఖులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు..

# మరో విభాగంలో అడుగు పెట్టిన టాటా డిజిటల్

టాటా న్యూ ఫిక్స్డ్ డిపాజిట్ల మార్కెట్ప్లేస్కు ప్రత్యేకత ఉంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ ప్రక్రియ. కస్టమర్లు తమ ఫిక్స్డ్ డిపాజిట్లను పూర్తిగా ఆన్లైన్లో కేవలం 10 నిమిషాల్లో తెరవవచ్చు. లిక్విడేట్ చేయవచ్చు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ కంపెనీల్లో టాటా గ్రూప్ ఒకటి. ఇక మార్కెట్ విలువ పరంగా కూడా దేశంలోనే ఇదే అతిపెద్ద సంస్థ అనే చెప్పవచ్చు. తాజాగా టాటా ఓ కీలక ప్రకటన చేసింది. చిప్పుడు చిన్న మొత్తాల పెట్టుబడుల విభాగంలోకి అడుగుపెట్టినట్లు టాటా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన టాటా డిజిటల్ తెలిపింది. ఫిక్స్డ్ డిపాజిట్ల కోసం టాటా న్యూ సూపర్ యాప్లో ఒక విభాగం ప్రారంభించినట్లు వెల్లడించింది. దీని ద్వారా ప్రముఖ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వద్ద ఇన్వెస్టర్లకు గరిష్టంగా 9.10 శాతం వరకు వడ్డీ రేటు పొందేలా ఎఫ్డీ చేయవచ్చని సంస్థ తెలిపింది. ప్రముఖ ఆర్థిక సంస్థలతో పాటు రూ. 1,000 నుండి ఫిక్స్డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. టాటా న్యూ ఫిక్స్డ్ డిపాజిట్ల మార్కెట్ప్లేస్కు ప్రత్యేకత ఉంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ ప్రక్రియ. కస్టమర్లు తమ ఫిక్స్డ్ డిపాజిట్లను పూర్తిగా ఆన్లైన్లో కేవలం 10 నిమిషాల్లో తెరవవచ్చు. లిక్విడేట్ చేయవచ్చు. ఇది ఎఫ్డీ వినియోగదారులకు ఉపయోగరంగా ఉంటుంది. ఇది ఎఫ్డీ పెట్టుబడులతో ముడిపడి ఉన్న సుదీర్ఘమైన రాత పని, బ్యాంకులను సందర్శించే ఇబ్బందులు తప్పుతాయి. కస్టమర్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను తెరవకుండానే ఎఫ్డిపై 9.1 శాతం వరకు వడ్డీ రేట్లను పొందవచ్చు. ×జ=ూా, జూా=జు, జ=×ూా×ూా వంటి అనేక రేటింగ్ ఏజెన్సీలు కంపెనీ ఫిక్స్డ్ డిపాజిట్ స్కీమ్ను మూల్యాంకనం చేసి, దాని ఆధారంగా రేటింగ్లు ఇస్తాయి. దీని ద్వారా అనుభవజ్ఞులైన ఇన్వెస్టర్లు, కొత్త వ్యక్తులు సులభంగా పెట్టుబడులు పెట్టవచ్చని టాటా డిజిటల్ చెబుతోంది. కస్టమర్లు కనీసం రూ.1,000 ఎఫ్డీ చేయగలరని కంపెనీ తెలిపింది. ఈ ఫిక్స్డ్ డిపాజిట్లో వారు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) ద్వారా రూ. 5 లక్షల వరకు బ్యాంకు పెట్టుబడికి




బీమా కూడా పొందుతారు. ఫిక్స్డ్ డిపాజిట్ మార్కెట్ప్లేస్తో విశ్వసనీయ ప్రొవైడర్ల నుండి అధిక వడ్డీ రేట్లను అందించడం ద్వారా సామాన్యులకు ఫిక్స్డ్-రిటర్న్ల వంటి ఆర్థిక ఉత్పత్తుల పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కంపెనీ తెలిపింది.

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మరియు నీలం మధు ముదిరాజుని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

శ్రీరంగాపూర్ మీ వార్త :



శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం -మోక్షమార్గం సందర్భంగా శ్రీ శ్రీ రంగనాయక స్వామి టెంపుల్ కు విచ్చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నీ మరియు నీలం మధు ముదిరాజ్ ని శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో శాలువతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆసన్న,కాంగ్రెస్ నాయకులు టైలర్ అంజి,పసుల రాజవర్ధన్ , పసుల వెంకటేష్ ,సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి

-మొదటిపేజీ తరువాయి

ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధరాత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

### బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోంది

అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న (గురువారం) ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను ఈరోజు వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.




# టార్గెట్ కేసీఆర్... రేవంత్ వ్యూహం అదేనా

-మొదటిపేజీ తరువాయి

పెట్టాలని భావిస్తోంది. అయితే ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రావడం లేదు. తాజాగా ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ విదేశీ సంస్థకు చెల్లించిన రూ.56 కోట్ల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణకు పిలిచింది. అనేక ట్విస్టుల తర్వాత కేటీఆర్ విచారణకు హాజరయ్యారుఎన్నికలు జరిగి ఏడాది గడిచినా.. బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా ఎన్నికైన కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. రేవంత్ ముందు తాను ప్రతిపక్షంలో కూర్చోలేకనే రావడం లేదన్న వాదన ఉంది. గతంలో కాలు విరిగిందని సాకులు చెప్పిన గులాబీ నేతలు ఇప్పుడు కేసీఆర్ గైర్హాజర్‌పై నోరు మెదపడం లేదు. అసెంబ్లీలో కేటీఆర్, హరీశ్‌రావే అన్నీ చూసుకుంటున్నారు. అయితే సీఎంగా రేవంత్ ఉన్న నేపథ్యంలో ఆయన ఎదుట ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో కూర్చోవడం ఇష్టం లేకనే రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కేసీఆర్‌ను ఫామ్‌హౌస్ నుంచి బయటకు రప్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే ఈ ఫార్ములా కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి రంగం సిద్ధం చేసింది. మరోవైపు హరీశ్‌రావును కూడా కాళేశ్వరం కేసులో ఇరికించే అవకాశం ఉంది. ఈ చర్యలతో అయినా కేసీఆర్ బయటకు వస్తారని భావిస్తోంది.ఇదిలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి తరచూ ప్రశ్నిస్తున్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సూచనలు తమకు అవసరమని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని, తెలంగాణ ప్రగతికి ఆయన తెలివి ఎందుకు ఉపయోగించడం లేదని నిలదీస్తున్నారు. మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ఇంటికి మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. స్వయంగా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఇక మాజీ ప్రధాని మన్‌మోహన్‌సింగ్‌కు నివాళులర్పించేందుకు ఏర్పాటుచేసిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కేసీఆర్‌కు స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. అయినా కేసీఆర్ ఫామహౌస్ దాటలేదు.కొడుకు కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది. హరీశ్‌రావును కూడా ఏదో ఒక కేసులో అరెస్టు చేయవచ్చన్న చర్చ జరుగుతోంది. అదే జరిగితే పార్టీ బాధ్యతలు ఎవరు చూస్తారన్న చర్చ ఇప్పుడు బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఇలాంటి తరుణంలోనే కేసీఆర్ కూతురు కవిత నేనున్నానంటూ మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలిగా ఉన్న కవిత పార్టీ బాధ్యతలు నిర్వహించడంపై పార్టీలోనే కొందరు విముఖంగా ఉన్నారు. ఈ క్రమంలో కేసీఆర్ ఫాంహౌస్ వీడతారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ రాకుంటే క్యాడర్ చీలిపోయే ప్రమాదం ఉంది. పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుంది.

# కమిటీ లేకుండానే ఐనవోలు జాతర

**వరంగల్ :** రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు మల్లికార్జునస్వామి మహా జాతరకు సమయం ఆసన్నమైంది. ఇంకో మూడు రోజుల్లోనే స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఏటా సంక్రాంతి నుంచి ప్రారంభమయ్యే ఈ జాతరకు భోగి నుంచి కనుమ రోజుల్లోనే దాదాపు 10 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉంటుంది.రద్దీ తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యతను ఆలయ పాలకవర్గం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గత మూడేళ్ల నుంచి ఐనవోలు ఆలయ ట్రస్ట్ బోర్డు వ్యవహారంలో కోర్టు కేసులో చిక్కుకోవడంతో ఇప్పటి వరకు పాలకవర్గ ఏర్పాటుపై ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇదిలాఉంటే కొంతమది నాయకులు తామే పాలకవర్గ సభ్యులమంటూ చెప్పుకుంటుండగా.. అధికారులు మాత్రం అధికారికంగా కమిటీ మాత్రం ప్రకటించలేదు. దీంతో ట్రస్ట్ బోర్డు ఉన్నట్టా.. లేనట్టా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.2023 జాతర సమయంలో జనవరి 10 తేదీన దేవాదాయశాఖ ప్రకటించిన ట్రస్ట్ బోర్డు కారణంగా ఆలయంలో వివాదం చెలరేగింది. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. అప్పటి ఎమ్మెల్యే అరూరి రమేష్ తనకు సన్నిహితుడిగా ఉండే మజ్జిగ జయపాల్కు ఆలయ చైర్మన్ ఇస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఈ మేరకు 14 మంది సభ్యులను ఎంపిక చేసి ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపించారు. ఆ తరువాత జనవరి 10న దేవాదాయ శాఖ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఇందులో మజ్జిగ జయపాల్ కు చైర్మన్ పదవి హామీ ఉండగా.. ఆయనే చైర్మన్ గా ఎన్నుకునేందుకు అంతా రంగం సిద్ధం చేశారు. కానీ ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం ఆలయంలో వాటాదారుగా ఉన్న వ్యక్తులకు ట్రస్ట్ బోర్డు సభ్యులుగా అవకాశం ఇవ్వకూడదు. కానీ రూల్ ను పట్టించుకోకుండా ఆలయంలో వాటాదారుగా ఉన్న జయపాల్ కు చైర్మన్ పదవి ఇచ్చేందుకు కసరత్తు చేయడంతో హనుమకొండకు చెందిన పైళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీంతో దేవాదాయశాఖ ప్రకటించిన ట్రస్ట్ బోర్డు చెల్లదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికీ దానిపై విచారణ జరుగుతుండగానే గత ఆగస్టు 30న దేవాదాయ శాఖ నూతన ధర్మకర్త మండలి ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానించింది.దీంతో కోర్టులో కేసు కొనసాగుతుండగా.. నూతన పాలకవర్గం ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానించడం సరికాదని, అలా కాదని ఎంపిక చేపడితే తాము కోర్టు నుంచి సవాల్ చేస్తామంటూ అప్పట్లో వివాదంలో చిక్కుకున్న కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కోర్టు తీర్పు వెలువడే వరకు ట్రస్ట్ బోర్డు ఎంపిక వాయిదా వేయాలని అటు ప్రభుత్వ పెద్దలతో పాటు ఆఫీసర్లు కూడా నిర్ణయానికి వచ్చారు. కాగా 2023 జాతర నుంచి ట్రస్ట్ బోర్డుపై వివాదం నడుస్తుండగా.. ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర సంక్రాంతి నుంచి ప్రారంభమై ఉగాది వరకు కొనసాగుతుంది. భోగి పండుగ నుంచి ఉత్సవాలు ప్రారంభం కానుండగా.. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. కేవలం ఈ మూడు రోజుల్లోనే దాదాపు 10 లక్షల మందికిపైగా భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చే జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడంలో పాలకవర్గానిదే కీలకపాత్ర. కానీ ట్రస్ట్ బోర్డు విషయం కోర్టు పరిధిలో ఉండటంతో టెంపరరీగా జాతర కమిటీ వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు వర్ధన్నపేటకు చెందిన వ్యక్తిని జాతర కమిటీ చైర్మన్ గా ప్రకటించేందుకు ఎమ్మెల్యే వర్గం పావులు కదుపుతున్నట్లు తెలిసింది. కాగా అదే కమిటీ ట్రస్ట్ బోర్డుగా ఉంటుందని స్థానికంగా ప్రచారం కూడా జరుగుతోందిప్రతిసారి జాతర సమయంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీరు తదితర వసతులు సరిగా లేక భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జాతర సమయంలో టెంపరరీ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నా అవి కూడా జనాలకు సరిపోవడం లేదు. దాంతో జాతరలో శానిటేషన్ కూడా ప్రధాన సమస్యగా మారింది.ప్రతిసారి పంచాయతీలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది దాదాపు 500 మందితో పనులు చేయిస్తున్నా.. అక్కడ సేవలందలేని పరిస్థితి నెలకొంటోంది. దీంతో ఈసారి కూడా జాతర సమయంలో భక్తులు ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఓ వైపు పాలకవర్గం లేకపోవడం, ఆఫీసర్లపైనే భారమంతా పడుతుండటం ఇబ్బందిగా మారగా.. అదనపు సిబ్బందిని కేటాయించి భక్తులకు సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.



## అద్భుతాలు చేసే వారు మాతో రండి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి. చంద్రమండలానికి వెళ్తున్నామని, కానీ భూమిపై ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామన్నారు. కాలుష్య కారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామని తెలిపారు.మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తూ రోడ్డు, రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు సీఎం. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామన్నారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు-రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని గుర్తు చేశారు.అభివృద్ధితోపాటు ఇక్కడ యువతకు ఉపాది కల్పించాలన్నది తమ ఉద్దేశంగా చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో ప్రతి ఏడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టా పట్టుకుని బయటకు వస్తున్నారని, వారిలో ఎక్కువ మంది స్కిల్ ఉండలేదన్నారు. టాటా గ్రూప్‌తో కలిసి రూ. 2400 కోట్లతో రాష్ట్రంలో ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని గుర్తు చేశారు.నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఐఎస్‌బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించామని గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలన్నారు.అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రానున్న 50 ఏళ్ల కోసం ప్రణాళికలు రచిస్తున్నామని తెలియజేశారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చని, మా ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని వివరించారు సీఎం రేవంత్. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. వారితో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించు కునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, గ్రామీణ మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.

## ఎక్కువ రేటుకు టిక్కెట్లు అమ్మితే... తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. అధిక ధరలకు బస్సు టికెట్లు విక్రయించినట్లు తెలిస్తే.. ఆయా బస్సుల్ని సీజ్ చేస్తామంటూ హెచ్చరికలు చేశారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో పొరుగు రాష్ట్రాలతో పాటుగా రాష్ట్రంలోని జిల్లాలకు భారీగా తరలివెళుతుంటారు. వారి సౌకర్యార్థం.. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం ఏకంగా.. 6,432 ప్రత్యేక బస్సులను టీజీఆర్టీసీ నడపేందుకు నిర్ణయం తీసుకుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 10 శుక్రవారం నుంచి మొదలవుతాయని వెల్లడించారు.ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి కూడా సిద్ధంగా ఉందని తెలిపిన మంత్రి పొన్నం? ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ మేజర్ బస్ స్టేషన్ దగ్గర ప్రత్యేక అధికారులు ఉండాలన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా నిత్యం పర్యవేక్షిస్తూ,చర్యలు చేపట్టాలని పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా.. బస్సుల్లో అదనంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకు సూచించారు.

### ప్రైవేట్ ట్రావెల్స్ కు హెచ్చరిక..

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక చేశారు. పండగల సమయంలో ప్రయాణికుల వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనపు చార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్ చేస్తామన్నారు. ప్రయాణికులకు ఏ సమస్య వచ్చిన రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. పండగ పూట ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్న మంత్రి పొన్నం.. ఎలాంటి ఘటనలు జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తే.. చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి ఆదేశాల నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో అన్ని బస్సులు, ఛార్జీలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు సమాచారం. ఏకంగా రవాణా శాఖ మంత్రే ఆదేశాలు జారీ చేయడంతో పాటు తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమనికే ప్రాధానత్య కల్పిస్తుందంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్య స్థానాలకు వెళ్లాలని కోరారు. తమ ప్రజా ప్రభుత్వం.. అన్ని వర్గాల భద్రత గురించి ఆలోచిస్తుందని, ఎవరికి సమస్య వచ్చినా వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుందని వెల్లడించారు. సాధారణంగానే.. పండుగ రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ ఆగడాలు సృతి మించుతుంటాయి. అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తూ.. సామాన్యులకు చుక్కలు చూపిస్తుంటారు. ఎవరైనా.. ఓ నలుగురు కుటుంబ సభ్యులతో ప్రయాణం పెట్టకుంటే.. జేబుకు చిల్లు పడాల్సిందే. కానీ.. ప్రస్తుతం ప్రభుత్వం అదనపు ఆర్టీసీ బస్సుల్ని నడపడం, ప్రైవేట్ ట్రావేల్స్ ధరలపై నియంత్రణ విధించడంతో.. సామాన్యులకు పెద్ద ఊరటే అంటున్నారు.

## ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన



-మొదటిపేజీ తరువాయి

– ఆదిలాబాద్ – మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమరయ్య, కరీంనగర్ –నిజామాబాద్ –ఆదిలాబాద్ – మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజిరెడ్డిని ఎంపిక చేసినట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు.

### సరోత్తమ్ రెడ్డి..

సరోత్తమ్ రెడ్డి వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి. ప్రధానోపాధ్యాయుడిగా 10 ఏండ్లు, స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా 21 ఏండ్లు పని చేశారు. 2012 నుంచి 2019 దాకా పీఆర్టీయూ జనరల్ సెక్రటరీగా సేవలందించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారు సరోత్తమ్ రెడ్డి.

### మల్క కొమరయ్య

పెద్దపల్లికి చెందిన మల్క కొమరయ్య.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఈ పట్టా పుచ్చుకున్నారు. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో అనేక విద్యా సంస్థలను నెలకొల్పారు. పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చైర్మన్‌గా సేవలందిస్తున్నారు.

### అంజిరెడ్డి

మెదక్ జిల్లాలోని రామచంద్రాపురానికి చెందిన సీ అంజిరెడ్డి బీఏ పూర్తి చేశారు. పారిశ్రామికవేత్తగా ఎదిగారు. అంజిరెడ్డి భార్య గోదావరి.. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. గత రెండు దశాబ్దాల నుంచి ఎస్ఆర్ ట్రస్ట్‌ను అంజిరెడ్డి నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటును అందిస్తుంది. అంతేకాకుండా పేద విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.

## గొందిగూడెం పాఠశాలకు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్ పంపిణీ:



మంగపేట, జనవరి10(వార్త న్యూస్)

ఏజెన్సీ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించి విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలని మంగపేట మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక అన్నారు. మండల పరిధిలోని గొందిగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న 20 మంది విద్యార్థులకు 5000 రూపాయల విలువైన స్కూల్ బ్యాగ్స్ మరియు నోట్ బుక్స్,పెన్సిల్స్ తదితర వస్తువులను నరసింహసాగర్ గ్రామానికి చెందిన శ్రీ ఈడ్పుగంటి దేవేందర్ ఆర్థిక సహకారంతో అందించడం జరిగింది.ఈ సందర్భంగా విరాళం అందించిన దేవేందర్ కి మండల విద్యాశాఖ తరపున,పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సూక్య ,గ్రామానికి చెందిన శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి






భైంసా పట్టణం లోని పిప్రి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను మండల విద్యాధికారి సుభాష్ స్థానిక కౌన్సిలర్ చందులాల్ మరియు మాటేగాం కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు రమణారావు తో కలిసి ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ లో విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసుకొని తీసుకొని వచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ పిల్లలు బయట బజారులో లభించే ఆహార పదార్థాల కంటే ఇంటి వద్ద తయారు చేసుకునే వాటినే తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు సంజయ్, పోషకులు, స్థానికులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మత్తులపై ప్రధాన దృష్టి

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

నియోజకవర్గంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తులు చేపట్టి, రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం తానుర్ మండలంలోని బెల్ తరోడ గ్రామంలో 47 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మత్తు నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువులు దెబ్బతిన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ప్రభుత్వం దశలవారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. సిరాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, అదేవిధంగా తానుర్ మండలంలో హిప్నెల్లి చెరువు మరమ్మతుకు కోటి రూపాయల నిధులు అవసరమవుతాయని, వచ్చే జూన్ వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు చెప్పారు.

## ప్రియాంక గాంధీ పై

# అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం...





తెలంగాణ స్టేట్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి.

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు..

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

ఉట్నూర్ పట్టణ కేంద్రంలో బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి దిష్టిబొమ్మ దహనం... ఖనాపూర్ నియోజకవర్గం : ఉట్నూర్ మండల కేంద్రం లో దిష్టి బొమ్మ దగ్ధం ఢిల్లీ లో ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తెలంగాణ స్టేట్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి,ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి దిష్టిబొమ్మ దహనం... దిష్టి బొమ్మను దగ్ధం.. చేయడం జరిగింది.మా నాయకులపై అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన కాబర్దర్ అని ఖానాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అత్రం రాహుల్ దేవ్ , ఉప అధ్యక్షులు పరమేశ్వర్ రావ్, ఉట్నూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్ అన్నారు . ఈ కార్యమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుట రాజేశ్వర్ , ఎర్రండి సుశీల్ కుమార్ , కలిం , భీమన్న , గంగేశ్ , అశోక్, భాస్కర్, సల్మాన్ రాజ్ , కైలాష్, ప్రవీణ్ , తదితరులు పాల్గొన్

## కొనో కార్పస్ వృక్షాల వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో

# ప్రజల ప్రయోజనాలను విస్మరించిన జిల్లా యంత్రాంగం-సిపిఎం

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

నిర్మల్ జిల్లా అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. వినూత్నంగా అందంగా కనిపించాలనే కోణంలో, వృక్ష శాస్త్రానికి వ్యతిరేకంగా, కొనో కార్పస్ వృక్షాలను జిల్లాలో విస్తారంగా నాటడం తీవ్ర సమస్యగా మారింది. ఈ వృక్షాలు గాలి కాలుష్యం, పౌడర్ అలెర్జీ, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయనే విషయాన్ని ప్రముఖ వృక్ష శాస్త్ర నిపుణులు మరియు శాస్త్రవేత్తలు ఎన్నిసార్లు హెచ్చరించినా, జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి తార్కాణం.
గత కొన్ని వారాలుగా వివిధ దినపత్రికల జిల్లా ఎడిషన్లలో కొనో కార్పస్ వల్ల కలిగే ఆరోగ్య భద్రత సమస్యలపై అనేక వార్తలు ప్రచురితమవుతున్నా, వాటిపై జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం ప్రజలలో ఆందోళనను కలిగిస్తోంది. సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ ఈ సమస్యను అధికారులకు విజ్ఞప్తి రూపంలో తెలియజేసినా, "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరించడం ఆగ్రహకరం. రోమ్ నగరం కాలుతున్నా నిరో చక్రవర్తి ఫిడేల్ వాయించు కుంటూ కూర్చున్న చందంగా జిల్లా యంత్రాంగం వ్యవహరిస్తోంది. ఇది ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, భవిష్యత్తులో పెద్దమొత్తం ఆరోగ్య సమస్యల కారణం అవుతుంది. సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ జిల్లా యంత్రాంగానికి గట్టిగా హెచ్చరిస్తోంది:




1. కొనో కార్పస్ వృక్షాల వల్ల కలిగే సమస్యలపై జిల్లా యంత్రాంగం అవగాహన పెంచుకొని ప్రజలకు అవగాహన చేయించాలి.
2. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించే చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.
3. ఈ వృక్షాలను తొలగించెందుకు తక్షణం తక్షణం చర్యలు తీసుకోవాలి

ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వెంటనే చర్యలు తీసుకోకపోతే, ప్రజల ఉద్యమానికి సిద్ధమా వుతామని కమిటీ సభ్యులు ఫసి ఉద్దీన్, పోశెట్టి, శంబు మరియు శాఖ కార్యదర్శి అతిక్ లు హెచ్చరించారు. సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ

## ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేసినా

# కిసాన్ గల్లి కీ చెందిన నిమ్మ లోల సందీప్

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి




పేషెంట్ పేరు సరస్వతి D/O బొజరం వయసు 18 సంవత్సరాలు కుబీర్ మండలం . మోల గ్రామం గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో ఎమర్జెన్సీ పేషెంట్ కు బిపాజిటివ్ రక్తము అవసరము ఉండగా డాక్టరు కాశీ నాత్ చెప్పా గానే ఫోన్ చేసిన వెంటనే సందీప్ స్పందించి బ్లడ్ బ్యాంక్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన బి పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత సందీప్ కు ప్రత్యేక ధన్యవాదములు..ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.......రక్తదానం యొక్క ప్రాధాన్యత రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఈ సంఘటన ద్వారా నిమ్మ లోల సందీప్ చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది ఆపదలో మేము ఉన్నామంటున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్అండ్ టీం

## అయోడిన్ మరి ఆరోగ్యం పై కళాకారుల ప్రదర్శన



నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

నిర్మల్ జిల్లా: లక్ష్మన్ చందా మండలం :- ధర్మారం గ్రామంలో ఆశీర్వాద్ స్టార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అయోడిన్ పై కళాకారులు ప్రజలకు ప్రదర్శన నిర్వహించారు. మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని పాటలతో అర్థమయ్యే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పల్లె దావకాన వైద్య బృందం మాట్లాడుతూ ఆహారంలో అయోడిన్ సరైన మోతాదులో లేకపోవడం వల్ల అయోడిన్ లోపం ఏర్పడుతుందన్నారు.గాయిట ర్ థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అన్నారు. అందుకు గర్భవతులు, బాలింతలు పిల్లలు అయోడిన్ ఉన్న సి విటమిన్ ఫుడ్ చేపలు మరియు రొయ్యలు కూరగాయలు ఆకుకూరలు పాలు నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజు నిత్యం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ మునిగాల హుస్సేన్, ఓ ఆర్ డబ్ల్యు జి.శివ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీ గీత, ధర్మారం పంచాయతీ సెక్రెటరీ జి. మేఘన మరియు ధర్మారం ప్రజలు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షులకు వినతి ..



నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

నిర్మల్ జిల్లా దిలావార్పూర్ మండలం మాడెగం గ్రామ అనుబంధ గ్రామ పంచాయతీ గా ఉన్న కదిలే గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు శుక్రవారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు నీ మర్యాదపూర్వకంగా కలిసి తమ కాండ్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు సానుకులంగా స్పందించి ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు కు కృషి చేస్థానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ పాల్దె అనిల్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ దేవేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు తక్కల విద్యా సాగర్ రెడ్డి ,మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఏనుగు లింగ రెడ్డి ,గ్రామస్థులు వెంకట్ రావు ,దత్తు పటేల్ ,శంభాజీ పటేల్ ,ప్రకాష్ ,మల్లాజి దిగంబర్,నారాయణ్ తదితరులు ఉన్నారు.

## వేంకటేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ దంపతులు....

వైకుంఠ ఏకాదశి సందర్భం గా ప్రత్యేక పూజలు....

మీ వార్త 10 జనవరి 2025 :



శుక్రవారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం ను పురస్కరించుకొని వరంగల్ బట్టల బజార్ లోని వేంకటేశ్వర ఆలయం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి - ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని మంగళకరమైన దీవెనలు నగర ప్రజలందరి పైన ఉండాలని ఆ వైకుంఠ నాథుడిని ప్రార్థించినట్లు మేయర్ తెలిపారు.

# మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో సదరం క్యాంప్

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది, షేక్ జహీర్



ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాల హెచ్వోడీ లతో సమావేశం నిర్వహించారు. గురువారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ లో గల సమావేశ మందిరంలో డి ఆర్ డి ఏ సదరం సిబ్బంది, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన హెచ్వైడి లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలలో నిర్వహించే సదరం క్యాంప్ నందు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, క్యాంపుకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాటు జరిగిన క్యాంపు జరిగిన రోజున ఉన్న డాక్టర్ దే పూర్తి బాధ్యతని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నెలలో 345 స్లాట్స్ బుకింగ్ కాగా దానిలో స్లాట్స్ 216 మంది అర్హులు కాగా వారిలో 124 మందికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని మిగిలిన 42 మందికి వివిధ కారణాలవల్ల ఇవ్వలేక పోయామని తెలుపగా, దానికి గల కారణాలు వెంటనే తెలపాలని కలెక్టర్ ఆదేశించారు. సదరం క్యాంప్ నిర్వహణభధ్యతకు ఒక ప్రత్యేక అధికారి నియమించాలని జిజిహెచ్ సూపర్డెంట్ సత్యనారాయణకు కలెక్టర్ ఆదేశించారు. సదరన్ సర్టిఫికెట్స్ అర్హులైన వారికి అందాలని ఎలాంటి అవకతవకులకు పాల్పడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి విభాగాలైన సర్జన్, రేడియాలజీ, అనస్తీషియా, ఆర్థోపెడిక్, కంటి విభాగం, ప్రసూతి విభాగం, పీడియాట్రిక్, విభాగాలకు చెందిన విభాగాధిపతి లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆస్పత్రిలోని ఆర్థోపెడిక్,జనరల్ విభాగంలో జరిగిన సర్జరీలను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి విభాగంలో డిసెంబర్ నెలలో 345 ప్రసవాలు జరగగా, దానిలో 137 సిజేరియన్ చేయడమైనదని, నార్మల్ డెలివరీలు 208 మందికి చేయడం జరిగిందని, కలెక్టర్కు వివరించారు. మైక్రో బయాలజీ విభాగంలో టెస్ట్ ద్వారా డిసెంబర్ నెలలో 1లక్ష 30 వేల మందికి రక్త పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ తెలిపారు. బయో కెమిస్ట్రీ విభాగంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 8,966 పరీక్షలు జరగగా ,టీహబ్ నందు 54,337 మందికి (కిడ్నీ, లివర్, థైరాయిడ్ ,షుగర్) టెస్టు నిర్వహించినట్లు విభాగాధిపతి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి కావలసిన పరికరాలు వివరాలు వాటి యొక్క అంచనాలను సిద్ధంచేసి తీసుకురావాలని సూపర్డెంట్ సత్యనారాయణకు కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మర్యాదగా వివాహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ జయలత ,హాస్పిటల్ సూపర్నెంట్ సత్యనారాయణ, డి ఎం హెచ్ ఓ కోటాచలం , డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల హెచ్వోడీలు, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.





ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నాం. అలాగే ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలి. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నాం. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి. ఇప్పటికే మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలి. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ఈ సమావేశంలో మంత్రి ధనసరి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల నేతలు ఆత్రం సక్కు , గోడం గణేష్ , మేస్రం మనోహర్ , మర్స్ కోల తిరుపతి , టేకం భాస్కర్ , జుగున్క దేవు సర్మేది , కొడప హన్నుపటేల్ , ఆద అమృతరావు , మేస్రం మోతీరాం , ఆత్రం సుగుణ , ప్రొ. గుమ్మడి అనురాధ , ప్రొ. అప్క నాగేశ్వర రావు , ప్రొ. రేగ రాజేందర్ , ప్రొ. సిదం కిశోర్ , సిదం జగ్గు ఆత్రం లక్ష్మణ్ , సోయం భీంరావు , సిదం అర్జు , బుర్సా పోచయ్య , మేస్రం గంగారాం పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

## ఆదివాసి కుటుంబాలకు

# పోలీసుల అండ వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం







-విద్యాతోనే జీవితంలో ఏదైనా సాధ్యం

-ఆదివాసీలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలి: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్

-మేము ఉన్నాం మీకోసం అంటూ భరోసా కల్పిస్తూ అందరితో సహపంక్తి భోజనం చేసిన పోలీస్ అధికారులు

ఉమ్మడి ఆదిలాబాద్ మీ వార్త డిసెంబర్ 10:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోణి నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసువారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్య అవసర సరుకుల, వంట సామాగ్రి, చీరలు, దోతులు, లుంగీల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరైనారు. వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ.... ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ద్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టల్స్ కలవు అందులో చేర్పించి చదివించాలి. సెలువుల లో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలి అప్పుడే వారు మంచిగా చదువు కొని ఉద్యోగాలు సాధిస్తారు ఉన్నత స్థాయిలో ఉంటారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ వారి ఉన్నతికి కృషిచేయాలని సూచించారు. గిరిజనులను విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు . . ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని మారుమూల గ్రామాలను సందర్శించి ప్రజలకు మరింత చైతన్య పరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని, స్థానిక సమస్యలను తెలుసుకోని, వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని ఇతర ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో సమస్యల పరిష్కారం కు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## కుమ్మరి జాగృతి మరియు వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ జనవరి 10 మీ వార్త ప్రతినిధి

కుమ్మరి జాగృతి మరియు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను డిసిసి నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ కూచాడి శ్రీహరి రావు శుక్రవారం వారి నివాసం నందు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ గండ్రత్ ఈశ్వర్, కాంగ్రెస్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, ఏఎంసి చైర్మన్ సోమ భీంరెడ్డి, పార్పెల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, కుమ్మరి జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి రాజశేఖర్, సిలారి పెద్ద సాయన్న, సిలారి చిన్న సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



మంగపేట,జనవరి10(వార్త న్యూస్)



సంక్రాంతి అనేది సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించడం వల్ల జరిగే మకర సంక్రమణం నే మకర సంక్రాంతి గా తెలుగు ప్రజలు జరుపుకునే ఎంతో ప్రాముఖ్యమైన విశిష్టమైన పెద్ద పండుగ అని,పండుగలు అనేవి మన సంస్కృతి సాంప్రదాయాలు ను మర్చిపోకుండా విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యత ను,విశేషాన్ని తెలియచేయడానికి సందర్భోచితంగా ఉపయోగకరంగా ఉంటాయని మంగపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పోదెం మేనక గారు అన్నారు. శుక్రవారం రోజున ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాల విద్యార్థులతో తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా కొత్త పంటలు ఇంటికి వచ్చే సమయానికి చేసుకునే మకర సంక్రాంతి పండుగ సంబరాలను ముందస్తుగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగిమంటలు ఏర్పాటుచేసి , రంగవల్లులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందించడం జరిగింది.ఈ సంబరాలలో విద్యార్థులు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి,సామ్రాజ్యం ,%వాఖీూ ఎవీ% వెంకటస్వామి గారు మరియు ఉన్నత ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది.

## శాస్త్ర మిన్నంటిన సంక్రాంతి సంబరాలు

మీ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్



రాయన గూడెం పరిధిలోని శాస్త్ర పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పల్లెటూరు వాతావరణం తలపించేలా శాస్త్ర గ్రామం మరియు శాస్త్ర పట్టణం కనులవిందుగా చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భోగి పండ్లు పోశారు. రకరకాల పిండి వంటలు విద్యార్థులు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు రంగురంగుల ముగ్గులు వేశారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భోగిమంటల మధ్య విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నృత్యాలతో అలంకరించారు, ముగ్గుల పోటీలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ కరుణారావు, సునీత, ఎలిమినేటి పుష్పలత, ఎలిమినేటి సతీష్ పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు మరియు మీడియా మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి SGF సెపక్ తక్రా పోటీలకు ఎంపిక



గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మిట్టపల్లి భవ్యశ్రీ U/14 SGF సబ్ జూనియర్ సెపక్ తక్రా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లి రంగారావు మరియు పిడి నాగరాజు లి తెలిపారు కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీల్లో ప్రతిభ చాటినట్లు తెలిపారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ లో జనవరి 24 నుండి 27 తేదీలలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు, విద్యార్థిని ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు అభినందిచారు

## భారీ ఇసుకలోడు తో వెళ్తున్న లారీలు ధ్వంసం అవుతున్న రహదారులు.

మీ వార్త: జనవరి 10: ములుగు జిల్లా వాజేడు మండల ప్రతినిధి.



వాజేడు: ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం నుండి వాజేడు వెళ్లి ప్రధాన రహదారి పై నిత్యం భారీ లోడుతో ఇసుక లారీలు ప్రయాణిస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే వాజేడు మండలంలోని ఘనపురం కాలనీ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై భాగంలో వేసిన బీటీ (డాంబార్)భారీగా పెచ్చులు పెచ్చులుగా ఉడిపోతున్నాయి. ఇందుకు గల ప్రధాన కారణం అధికలోడుతో వెళ్తున్న ఇసుక లారీలు అయితే మరొక కారణం నాణ్యత లేకుండా పోసిన రోడ్డు అని పలువురు గ్రామస్తులు ప్రయాణికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఈ యొక్క రహదారిపై బీటీ పరిచి కనీసం సంవత్సర కాలం కూడా కాకపోవటం గమనార్హం. కాబట్టి ఇందుకు సంబంధించినటువంటి ప్రభుత్వ అధికారులు చొరవ చూపించి నాణ్యత మైన రహదారులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పరిమితి మించి లోడు వెళ్లకుండా నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## గేమ్ చేంజర్ సినిమా సంబరాలు



మీ వార్త పరకాల ప్రతినిధి

మెగా పవర్ స్టార్ కొణిదల రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమాకు వస్తున్న ప్రేక్షకులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవి ఫ్యాన్స్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11:00 గంటలకు స్థానిక జయ డీలక్స్ టాకీస్ లో రామ్ చరణ్ బొమ్మతో ప్రింట్ చేయించిన టీ షర్ట్స్ పంపిణిచేసి, రాంచరణ్ ఫోటోకు పాలాభిషేకంచేసి, కేక్ కటింగ్ మరియు బాణాసంచాపేల్చి సంబరాలు చేయడం జరిగింది. గేమ్ చేంజర్ సినిమా పెద్ద హిట్ అయినందుకు, సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు మరియు పరకాల జయ డీలక్స్ యాజమాన్యం కృత్షతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాకీస్ మేనేజర్ వెంకటేశ్వర్ రావు, చిన్నమల్లు, కొగిల సుమన్, కందుకూరి విద్యాసాగర్, మంద సురేష్, బొచ్చు సదానందం, బొచ్చు సంపత్ మరియు అభిమానులు పాల్గొన్నారు

## డప్పు కళాకారుల సంఘం గ్రామ ఎన్నిక



మీ వార్త పరకాల ప్రతినిధి

పరకాల మండలం పోచారం గ్రామంఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సంఘం నూతన గ్రామ కమిటీ నిర్మాణం కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో పోచారం డప్పు కళాకారుల కమిటీకి ముఖ్య అతిథులుగా ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్ల సాగర్ మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోగిల రవి మాదిగ డప్పు కళాకారుల సంఘం పోచారం గ్రామ కమిటీ నిర్మాణాన కమిటీని ప్రకటించడం జరిగింది మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ప్రతి మాదిగ పల్లె నుండి వందలాదిగా కళాకారులు డప్పు కళాకారులు విద్యార్థులు మేధావులు ఉద్యోగులు మాదిగ కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పోచారం డప్పు కళాకారుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా కొయ్యడరాజు మాదిగను ఉపాధ్యక్షుడిగా జన్ను శంకర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ విజయేందర్ మాదిగ కార్యదర్శిగా ఈర్ల రాజు మాదిగ కోశాధికారిగా కొయ్యడ అరవింద్ మాదిగలను పోచారం గ్రామ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణ జంపన్న సురేష్ రవీందర్ రాజు రఘుపతి దినేష్ మొగిలి రాజయ్య కృష్ణ ఎర్రన్న రాజు శంకర్ సందీప్ అర్జున్ రాకేష్ సదయ్య లింగయ్య సాంబయ్య సంపత్ నాగరాజు వెంకటేష్ మాదిగలు కుల పెద్దలు పాల్గొన్నారు

## త్వరలోనే దిందా వంతెన నిర్మణపనులు ప్రారంభం

-ఎమ్మెల్సీ దండే విఠల్

ఉమ్మడి ఆదిలాబాద్ మీ వార్త డిసెంబర్ 10:




దిందా గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీరుతుంది అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని ఫారెస్ట్ అనుమతులు లేక నిలిచిన చింతలమనేపల్లి మండలం లోని దిందా వాగు పై వంతెన పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది అని ఎమ్మెల్సీ అన్నారు.నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతులు మంజూరు చెయ్యడం జరిగింది అని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామాలకు తాగునీరు విద్యుత్ విద్య వైద్యం రవాణా వసతి కల్పించాలని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ ఎంపీపీ డుబ్బుల ననాయ్య, బసర్కార్ విశ్వనాథ్, టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్,మాజీ సర్పంచ్ ఉమ్మెర లింగయ్య, నాయకులు ఉమా మహేష్,డగె సురేష్,ప్రసాద్, శంకర్,నారాయణ,దిందా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి

### తాసిల్దార్ కు వినతిపత్రం బిజెపి నేతలు

మీ వార్త పరకాల ప్రతినిధి



రేగొండ మండల కేంద్రంలో బీజేపీ భూపాలపల్లి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతి రావు ఆధ్వర్యంలో రేగొండ తహసిల్దార్ రైతు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ రైతు బంధు వానాకాలం యాసంగి రెండు పంటలకు కలుపుకొని ఎన్నికల సమయంలో 15000 వేల రూపాయలు ఇస్తామని చేపి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇపుడు మాట మారుస్తున్నాడని రైతులకు బోనస్ ప్రకటిస్తానని చెప్పి ఇప్పటివరకు కూడా రైతులకు జమ చేయలేదని రైతు కూలీలకు కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోయినప్పటికీ కూడా వాటి విషయమే తీయడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అసలు భీమాను కూడా రాష్ట్రంలో అమలు చేయడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వము రైతులను నట్టేట ముంచిందని రైతులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చినట్లు అయితే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మండల సీనియర్ నాయకులు దాసరి తిరుపతి రెడ్డి మండలాధ్యక్షులు బండి శ్రీనివాస్ సుదాటి వేణు రావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గన్ రెడ్డి లింగారెడ్డి బండారి రవి సాధు దేవేందర్ కాంతాల నారాయణరెడ్డి శ్రీరాముల సంతోష్ సుంకరి మనోహర్ రవీందర్ గౌడ్ తదితరులు వున్నారు

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

### ఆర్ డి ఓ నారాయణ

సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి నేషనల్ యూత్ డే

మీ వార్త పరకాల ప్రతినిధి





పరకాల, జనవరి 10: యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఆర్డీవో డాక్టర్ కే నారాయణ అన్నారు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంట్రన్స్ వద్ద సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జీవితము సమాజంలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన వక్తగా సౌమిత్రి లక్ష్మణ చారి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అనే అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. నీలోనే శక్తి దాగి ఉంది నీవు ఏదైనా సాధించొచ్చు అంటూ యువతలో ప్రేరణ నింపి యువతకు రోల్ మోడల్ గా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానందాన్ని కొనియాడారు. నేటి సమాజంలో యువత స్వామి వివేకానందన స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు అనంతరం సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన స్వామి వివేకానంద మహోన్నత వ్యక్తి అని ఆయన గురువైన రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మఠాన్ని స్థాపించి ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలుచేపట్టడం జరిగిందన్నారు. సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించద్దని అన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం చదువుపై శ్రద్ధ చూపి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పురపాలక సంఘం చైర్మన్ అనిత రామకృష్ణగారు , మున్సిపల్ కమిషనర్ సుష్మ గార్లు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేవూరి విజయ పాల్ రెడ్డి , సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు ఆర్పి జయంత్ లాల్ , బండి సారంగపాణి , గందే వెంకన్న, చోలేటి సునందర్, వీరేష్ రావు బెజ్జంకి కరుణాకర్ పాలకుర్తి తిరుపతి పున్న మశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఐరిస్ ఒలంపియాడ్ స్కూల్లో సంక్రాంతి సంబురాలు

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్




జిల్లా కేంద్రం విద్యానగర్ లోని ఐరిస్ ఒలంపియాడ్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలను శుక్రవారం జరుపుకున్నారు .విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో దుస్తులను ధరించి సంక్రాంతి సంబురాలను అట్టహాసంగా స్కూల్లో భోగి మంటలను ఏర్పాటు చేశారు. స్కూలు ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మన్నెం మురళీధర్, హెడ్మాస్టర్ బి అనసూయ, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులతో కలిసి భోగిమంటలను వేశారు. హరిదాస్ వేషంలో విద్యార్థులు చేపట్టిన కార్యక్రమం అందర్నీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గాలిపటాలను ఎగరవేశారు. సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కరస్పాండెంట్ మన్యం మురళీధర్ మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడేలా సంస్కృతిక సాంప్రదాయాలను పరిరక్షించే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పండుగల విశిష్టత ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుండే తెలుసుకోవాలని అన్నారు. రంగురంగుల రంగువల్లులు, గొబ్బెమ్మలతో, స్కూల్లో సంక్రాంతి వాతావరణ కనిపించిందని అన్నారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవ్య, జ్యోతి, అశ్వనీ,భవాని, సృజన తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా

## నియమాలు పాటించాలి జిల్లా కలెక్టర్

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్



హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండిసెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదుసూర్యాపేట పట్టణంలో రోడ్డు భద్రత పై ర్యాలీ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా సూర్యాపేట మెడికల్ కాలేజ్ నుండి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రారంభించారు. సూర్యాపేట చౌరస్తాలలో బైక్ ర్యాలీ కొనసాగించి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ రాంబాబు, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్. జి సురేష్ రెడ్డి, ఎం. వి.ఐ.లు జయప్రకాశ్ రెడ్డి, ఆదిత్య, ఏ ఎమ్ వి ఐ, లు. సంపత్ గౌడ్, విక్రమ్ కుమార్, రామ్ చరణ్,సతీష్ కుమార్,డీఎస్పీ రవి, సిఐ. లు. వీర రాఘవులు, రాజశేఖర్, టౌన్ ఎస్సైలు. ఏడుకొండలు, సైదులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, రవాణా శాఖ.కానిస్టేబుల్స్. సంతోష్, వెంకటేష్, ఆయేషా, జానయ్య, పోలీస్. సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తేజవంతులను చేసిన ఘనత నరేందర్ రెడ్డిదే

ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్



ఉమ్మడి ఆదిలాబాద్ (మీ వార్త జిల్లా ప్రతినిధి) జనవరి 10

త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభ్యర్థిగా కరీంనగర్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేంద్రరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు సతీష్ రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తరపున ఐబి చౌరస్తాలోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక విద్య సంస్థలను స్థాపించి ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి నాణ్యతతో కూడిన విద్యను అందించడం వల్ల ఈరోజు అనేకమంది విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా అనేక రంగాలలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో ఉన్నత స్థానంలో స్థిరపడ్డారని తెలియజేశారు. చదువుకున్న వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉద్యోగాల నియామకాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ వచ్చే విధంగా కృషిచేసి నిరుద్యోగ నిర్మూలనకు విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాడడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్ నరేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

# వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.

జనవరి 31 నాటికి 60 శాతం పన్నుల సేకరణ లక్ష్యం.

బిల్ కలెక్టర్లు పన్నులు వసూళ్లు చేయాలని ఆదేశించిన మేయర్.

బిల్ కలెక్టర్లు, వార్డ్, ఆఫీసర్లు, ఆర్ ఐలు క్షేత్ర స్థాయిలో పన్నుల సేకరణకు ప్రణాళిక బద్దంగా సమష్టి కృషి.

వార్డుల వారిగా పన్నుల వసూళ్లు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని రెవిన్యూ అధికారులతో సమీక్షించిన మేయర్..

జిడబ్ల్యూఎంసీ, 10 జనవరి 2025



వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేయర్ సర్కిళ్ల, వార్డు ల వారిగా ఆస్తి, పన్నుల సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, నివాస గృహాలు వాణిజ్య సంస్థల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలు వార్డుల వారిగా అడిగి తెలుసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.114 కోట్ల 44 లక్షల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 42 కోట్ల 59 లక్షల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా సమష్టిగా కృషి అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈనెల చివరి నాటికి 60 శాతం పన్నుల సేకరణ జరగేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అందుకు రోజువారీ, వారం వారిగా లక్ష్యాలను బిల్ కలేకర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ ఐ లకు కేటాయించి, లక్ష్యాన్ని సాధించేలా ఆర్ ఓ లు, ఉప కమిషనర్లు, అదనపు కమిషనర్ నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి పన్ను సేకరణ పై శ్రద్ధ వహించాలన్నారు. బిల్ కలెక్టర్లు కోరిన మేరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పన్నుల సేకరణలో టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పి ఓ ఎస్ మెషిన్లు మరమ్మతులు, మెషీన్లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటి మేనేజర్ ను మేయర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షిస్తూ ఇప్పటివరకు జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో 93 శాతం సర్వే పుర్తయిందని, పెండింగ్ లో ఉన్న, డివిజన్లలో లేనివారిని పిలిపించి వివరాలు సేకరించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని మేయర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణ రెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఐటి మేనేజర్ రమేష్,ఆర్ ఓ లు శ్రీనివాస్, శహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

ఉమ్మడి ఆదిలాబాద్ మీ వార్త డిసెంబర్ 10:



తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగడమండ్ల చెన్నయ్య,రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకుశుక్రవారం రోజున జన్నారం పట్టణంలోని అంబేడ్కర్ భవన్లో మాలల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమావేశంలో జన్నారం మండల కమిటీని ఎన్నుకున్నారు. వీరిని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,రాష్ట్ర కార్యదర్శి మాలెం చిన్నయ్యగార్ల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినారుజన్నారం మండల అధ్యక్షులుగా దాముక కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శిగాకండ్లేశ్రావణ్,కోశాధికారిగా కోడి ఇసాక్,మండల ఉపాధ్యక్షులు గా బొట్ల సంజీవ్,గద్దల పవన్కుమార్,సౌదంరాజన్న,అల్లాటినర్సయ్య,నమలికొండగోపి,కార్యదర్శులుగాభోజనపు సురేందర్,గూడెపు భూమన్న స్వామి,కుంభాల రాజన్న,కార్యవర్గ సభ్యులుదాసండ్ల రాజన్న,తోకలఎల్లయ్య,మంత్రి రాజు,కండ్లేసతీష్,సలహాదారులుగాఅక్కవత్తులదేవయ్య, శెట్టమల్ల భరత్ కుమార్,పాతబాలరాజు,మేకల మాణిక్యం,జక్కుల సురేష్,అలుగునూరి పద్మారావు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్నం చక్రధర్,జన్నారం మండల యూత్ నాయకులుదాసండ్ల నవీన్,మూగల సుధాకర్,కొప్పుల రాము,కోడి హరీష్,మూగల అజయ్,తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

భారతీయ కిసాన్ మోర్చ నాయకుల వినతి .

మీ వార్త ప్రతినిధి పరకాల



రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఆకుల రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కు కిసాన్ మోర్చమండల శాఖ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచన మేరకు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలుపరచడంలో మాట తప్పి రైతులను అబాసపాలు చేస్తూ పూటకో మాట ,గడియ కో మాట మాట్లాడుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఇచ్చిన వాగ్దానను అమలు చేయాలని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు ఆర్పి జయంతిలాల్, గురు ప్రసాద్, నిరంజన్ ,భాస్కర చారి ,తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల సహకారంతో మతిస్థిమితం లేని

# యువకుడిని దొరకబట్టి తల్లికి అప్పగించిన పరకాల పోలీసులు

మీ వార్త పరకాల ప్రతినిధి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా SM కొత్తపల్లి గ్రామానికి చెందిన బిల్ల కంటి సుకోపాల, w/o సంపత్ రావు అను మహిళ వారి యొక్క మతిస్థిమితం లేని కుమారుడు అయిన బిళ్ళ కంటి విన్ను అను అతనిని కరీంనగర్ లోని వికలాంగుల వసతి గృహం నుండి వారి స్వగ్రామమైన SM కొత్తపల్లి కి వెళ్ళుటకు గాను పరకాలలో బస్సు దిగి పరకాల నుండి SM కొత్తపల్లి వెళ్ళుటకు గాను బస్సు కోసం చూస్తుండగా మతిస్థిమితం లేని కుమారుడు కనపడుటలేదని అట్టి మహిళ ఏడ్చుకుంటూ పోలీస్ స్టేషన్కు వచ్చి పరకాల CI శ్రీ క్రాంతి కుమార్ సార్ కలవగా CC కెమెరాలు చెక్ చేయమని CC కెమెరా ఇంచార్జ్ హోంగార్డు సుధాకర్ ను ఆదేశించగా CI ఆదేశాల మేరకు CC కెమెరాలు చెక్ చేసి అట్టి వ్యక్తి వేరే బస్సు ఎక్కి వెళ్ళినది గమనించి అట్టి బస్సు కండక్టర్ ను ఫోన్ ద్వారా తెలుసుకుని సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని దొరకబట్టి అతని తల్లికి పరకాల CI క్రాంతి కుమార్ సార్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది బాధితురాలు కన్నీటి పర్యంతమై పరకాల CI మరియు పరకాల పోలీసు కృతజ్ఞతలు తెలిపినది అతి తక్కువ సమయంలో మతిస్థిమితం లేని వ్యక్తిని CC కెమెరాల సహకారంతో దొరకబట్టి తల్లికి అప్పగించినందుకు కానిస్టేబుల్ ఎస్. నాగరాజు హోంగార్డ్ సుధాకర్ లను సీఐ వి క్రాంతి కుమార్ సార్ గారు అభినందించారు

## రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



మీ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్

ఈరోజు తెల్లవారు జామున చివ్వెంల పరిధి ఐలాపురం గ్రామ శివారు ఖమ్మం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పరిశీలించారు. సంఘటన గల కారణాలపై సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి తో చర్చించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆత్మకూరు యస్ మండల నమస్తే తెలంగాణ దినపత్రిక కు రిపోర్టర్ గా మండాది గోవర్ధన్ గౌడ్ నియామకం ..

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్



మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ గుంట కండ్ల జగదీష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన రిపోర్టర్ గోవర్ధన్ గౌడ్ ... సమాజం పట్లబాధ్యత,కండ్ల ముందు జరిగే అవినీతి అక్రమాలను వెలికి తీసి,ప్రజాసమస్యలను ప్రభుత్వం ,అధికారుల దుష్టి కి తీసుకుపోయే విధంగా వార్త కథనాలు ప్రచురించి మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ మంత్రి వర్యులు,స్థానిక శాసన సభ్యులు జగదీష్ రెడ్డి , నూతన రిపోర్టర్ గోవర్ధన్ ను అభినందించారు...ఇట్టి కార్యక్రమం లో మాజీ పార్ల మెంట్ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, బి ఆర్ యస్ పార్టీ మండల పార్టీ నాయకులు మార్ల చంద్రారెడ్డి , తుడి నరసింహా రావు,బత్తుల ప్రసాద్ తదితరులు కూడా అభినందించారు .

## హుమేన్ రైట్స్ &ఉమెన్ సేఫ్టీ ఫోరమ్ జిల్లా అధ్యక్షునిగా సంకే లక్ష్మణ్

నియామక పత్రం అందజేసిన నేషనల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ అబ్దుల్ కరీం

ఉమ్మడి ఆదిలాబాద్(మీ వార్త జిల్లా ప్రతినిధి)

జనవరి,10




మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ కి చెందిన సంకే లక్ష్మణ్ ని హుమేన్ రైట్స్ & ఉమెన్ సేఫ్టీ ఫోరమ్ జిల్లా అధ్యక్షునిగా జాతీయ వైస్ ఛైర్మన్ సయ్యద్ అబ్దుల్ కరీం చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందజేశారు.గతంలో వివిధ సామాజిక ఉద్యమలలో పాల్గొని, ఎల్లప్పుడూ ప్రజల పక్షం ఉండే వ్యక్తి, ఎన్నో సామాజిక సేవకార్యక్రమలు నిర్వహించి, రాజకీయంగా ఎంపిటిసి గా పదవి భాద్యలను ఎంతో ఉన్నతంగా నిర్వహించిన నటువంటి వ్యక్తిని హుమేన్ రైట్స్ & ఉమెన్ సేఫ్టీ ఫోరమ్ జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల పలువురు జిల్లా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సంకే లక్ష్మణ్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఎల్లప్పుడూ ప్రజల పక్షం ఉంటూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.ఎక్కడ మానవ హక్కులను భంగం కలిగిన ముందుండి పోరాడుతామని అన్నారు.మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరుస్తామని తెలిపారు.

## జి ఆర్ వివేక వాణి, మిన్నంటిన సంక్రాంతి సంబరాలు




మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్

సూర్యాపేట స్థానిక 60.ఫీట్ రోడ్ లో ని జి ఆర్ వివేక వాణి, పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పల్లెటూరు వాతావరణం తలపించేలా మరియు విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భోగి పండ్లు పోశారు. రకరకాల పిండి వంటలు విద్యార్థులు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు రంగురంగుల ముగ్గులు వేశారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భోగిమంటల మధ్య విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నృత్యాలతో అలంకరించారు, ముగ్గుల పోటీలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, గుడిమళ్ల సంతోష్ శర్మ, పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ గుడిమల్ల,స్వప్న, మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో 10/10 సాధించాలన్నారు ఈ కార్యక్రమం సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, మరియు మీడియా, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక



# జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?




నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.

## డిటెక్టివ్‌గా మమ్ముట్టి

### 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు' ట్రైలర్ చూశారా.!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.





# బీచ్‌లో సూపర్ ఛిల్‌గా అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్ గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.




# రాయలసీమ నా అడ్డా..

### పవర్‌ఫుల్‌గా 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, పగ్వా జైశ్వల్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకున్న విషయం తెలిసిందే. అయితే రిలీజ్ ట్రైలర్‌ను ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాంఛ్ చేద్దాం అనుకున్నారు. కానీ తిరుమల తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడంతో ఈ వేడుకను వాయిదా వేశారు. దీంతో రిలీజ్ ట్రైలర్‌ను నేడు వదిలింది చిత్రబృందం.

# అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది?

### ఇంట్రెస్టింగ్‌గా ఆదిత్య ఓం బంధీ

లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బంధీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet-508221 TS. published at door no: 5-12, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491